సాక్షి ఏలూరు

శనివారం, 21, జనవరి, 2023



ఫీవర్ సర్వే

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని పలు ప్రాంతాల్లో మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఫీవర్ సర్వే చేపట్టారు.



ఘనంగా లీలాకల్యాణం

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం పాలకొల్లులోని క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో మాసశివరాత్రి సందర్భంగా లీలా కల్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు.

బలుసులమ్మకు విశేష పూజలు



తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణ ఇలవేల్పు బలుసులమ్మవారికి శుక్రవారం విశేష పూజలు చేశారు. ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు.

ఉపాధిలో ముందంజ

ఆమెదే అగ్రస్థానం

- 57శాతం మంది మహిళలకు పనిదినాలు
- 581 గ్రామాల్లో పనులు
- గృహనిర్మాణ పథకం ద్వారా ఎక్కువగా పనుల కల్పన
- పోలవరం నిర్వాసిత కాలనీల్లోనూ పనులు



ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న మహిళా కూలీలు

సాక్షి ప్రతినిధి, ఏలూరు: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో ఏలూరు జిల్లా ముందంజలో ఉంది. ముఖ్యంగా మహిళలకు పనుల కల్పనలో అగ్రస్థానంలో నిలిచింది. పనుల కల్పనలో రాష్ట్రంలో 4వ స్థానంలో నిలవగా.. 57 శాతం పనులు మహిళలకు కల్పించి ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలోని 28 మండలాల్లో 581 గ్రామ పంచాయతీల్లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పించే ప్రక్రియలో ముందంజలో ఉంది.

3.20 లక్షల కార్డుల జారీ

జిల్లాలో 3.20 లక్షల జాబ్ కార్డులను అధికారులు జారీ చేశారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 4,39,000 మందికి ఉపాధి కల్పించారు. 1.17 కోట్ల పనిదినాలు లక్ష్యంగా నిర్దేశించగా 1,17,45,000 పని దినాలు పూర్తిచేశారు. వేతనాల రూపంలో రూ.240.06 కోట్లు కార్మికులకు అందించారు. మరో రూ.88 కోట్లు మెటీరియల్ కాంపొండ్ కింద భవన నిర్మాణాలకు ఖర్చు చేశారు. ఉపాధి హామీ కింద ఇప్పటివరకు వేతన రూపంలో ఇచ్చిన రూ.240.06 కోట్లలో అత్యధికంగా రూ.136.73 కోట్లు కేవలం మహిళా వేతనదారులకు అందించారు. ఇప్పటివరకు ఉపాధిహామీ పనుల్లో ఎస్సీలు 36.64 శాతం, ఎస్టీలు 9.14 శాతం పాల్గొన్నారు.

అడిగిన వారందరికీ పని : జిల్లాలో అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకంలో ప్రతి ఇంటికీ ఈ పథకం ద్వారా 90 రోజుల వేతనం, రోజుకు రూ.257 చొప్పున కల్పిస్తున్నారు. ఇలా 14 లక్షల పనిదినాలకు రూ.35.98 కోట్లు వేతనాలుగా చెల్లించారు. పోలవరం నిర్వాసిత కాలనీల్లో పునరావాసం కల్పించిన చోటే ఆ కుటుంబాలకు పని కల్పిస్తూ ఇప్పటివరకూ రూ.1.61 కోట్లు వేతనాల రూపంలో అందించారు. డ్వామా ద్వారా అమలవుతున్న ఉపాధి హామీ పథకంలో పని అడిగిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించడంతో పాటు ప్రతి సచివాలయ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 5 రకాల భవనాలైన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ, పాలసేకరణ కేంద్రాల నిర్మాణాలు చేపట్టారు. అలాగే వైఎస్సార్ జలకళ కింద 4 వేల బోర్లు మంజూరు చేశారు. మొక్కల పెంపకం కింద 368 ఎకరాల్లో హార్టికల్చర్ సాగుకు రైతులకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కింద 87 కిలోమీటర్ల మేర రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచుతున్నారు. వచ్చే ఏడాది మునగ మొక్కలను ప్రతి ఇంటికి ఇచ్చి పెంపకం చేసుకునేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

పనిదినాల కల్పనే లక్ష్యం



“ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే టార్గెట్ పనిదినాలు పూర్తి చేయడానికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నాం. వచ్చే మూడు నెలల్లో మరో 25 లక్షల పనిదినాలు కల్పించటంతో మరో రూ.60 కోట్ల వేతనాల రూపంలో ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సూచనలతో జిల్లాలో ఉపాధి హామీ పథకం దిగ్విజయంగా అమలు చేస్తున్నాం.

– పి.రాంబాబు, పీడీ, డ్వామా

ఉపాధి కూలీలు.. పొందిన వేతనాలు

జిల్లాలో మొత్తం మండలాలు	28
గ్రామ పంచాయతీలు	581
జాబ్ కార్డుదారులు	3.20 లక్షలు

వేతనాలు పొందిన ఉపాధి కూలీల సంఖ్య 4.39 లక్షలు	రోజుకు సగటున అందించిన కూలీ రూ. 257
పనులు కల్పించిన వారిలో ఎస్సీలు 36.64 శాతం	పనులు కల్పించిన వారిలో ఎస్టీలు 9.14 శాతం
ఉపాధి పొందిన మహిళలు 57.00 శాతం	మహిళలు పొందిన వేతనాలు 136.73 రూ. కోట్లు

భవిష్యత్‌ను తీర్చిదిద్దాలి

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



చిన్నారిని దత్తత ఇస్తున్న కలెక్టర్

ఏలూరు(మెట్రో): తల్లిదండ్రుల ప్రేమ, కుటుంబ వాతావరణంలో ఉంటేనే పిల్లలు భవిష్యత్ మెరుగ్గా ఉంటుందని, అనాథ పిల్లల దత్తతను ప్రోత్సహించాలని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ, అడాప్షన్ రెగ్యులేషన్-2022 ప్రకారం ఏలూరు శిశు గృహంలో ఆశ్రయం పొందిన బేబీ స్నేహిత అనే చిన్నారిని చిత్తూరు జిల్లాకు చెందిన పి.అనిల్ కుమార్, శ్రీ విద్య దంపతులకు శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా మెజిస్ట్రేట్, కలెక్టర్, జిల్లా దత్తత అధికారి వె.ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో దత్తత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని తల్లితండ్రులు చట్టప్రకారం కారా నియమ నిబంధనలు పాటించి దత్తత పొందాలన్నారు. పిల్లల భవిష్యత్‌ను చక్కగా తీర్చిదిద్దే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దత్తత పొందాలనే తల్లితండ్రులు జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశు గృహ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ , సాధికారత అధికారి కె.పద్మావతి, డీసీపీఓ సీహెచ్ సూర్యచక్రవేణి, బాలల రక్షణాధికారి ఆర్.రాజేష్, సోషల్ వర్కర్ సుజనమ్మ పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

నాడు-నేడుపై సమీక్ష



మాట్లాడుతున్న డీఈఓ మధుసూదనరావు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలో మన బడి నాడు-నేడు కార్యక్రమంలో ఎంపికైన పాఠశాలలకు జమైన రివాల్వింగ్ ఫండ్ మొత్తాన్ని ఖర్చు పెట్టాలని డీఈఓ డి.మధుసూదనరావు ఆదేశించారు. స్థానిక సెయింట్ థెరిస్సా ఆడిటోరియంలో శుక్రవారం నాడు-నేడు పనుల ప్రగతిపై 137 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఈలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రివాల్వింగ్ ఫండ్ రూ.50 వేల కన్నా తక్కువ ఖర్చు చేసిన హెచ్‌ఎంలను కారణాలు అడిగి తెలుసుకున్నారు. సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఏపీఈడబ్ల్యూడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాంబాబు, ఏలూరు ఎంఈఓ సబ్బితి నరసింహమూర్తి పాల్గొన్నారు.

5న ఎన్ఎంఎంఎస్ పరీక్ష

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వచ్చేనెల 5న 2022-23 విద్యా సంవత్సరానికి గాను జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎస్ఎస్) జరుగనుందని డీఈఓ డి.మధుసూదనరావు ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎంపిక చేసిన కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. హాల్‌టికెట్లను బీఎస్ఈ ఏపీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారని తెలిపారు. ఈ మేరకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు తమ స్కూల్ లాగిన్‌లో పాఠశాల యూ-డైస్ కోడ్‌ను ఉపయోగించి లాగిన్ అయి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు.

ఫొటోగ్రాఫర్లకు వర్క్‌షాపులు



సంఘ నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఫొటో వర్క్‌షాపుల ద్వారా ఫొటోగ్రాఫర్లకు ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తామని ఆంధ్రప్రదేశ్ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పోసిన వీరేంద్రకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక రామకృష్ణాపురంలోని ఎస్.గ్రాండ్ ఫంక్షన్ హాలులో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఫొటో, వీడియోగ్రాఫర్ల కుటుంబాలకు ఆసరా పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తామన్నారు. ఆన్‌లైన్ ద్వారా రాష్ట్రంలోని ఫొటో, వీడియోగ్రాఫర్లకు గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు. అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చంద్రారెడ్డి, విజయవాడ చైర్మన్ ఆర్‌వీ అప్పారావు, స్టీరింగ్ కమిటీ సభ్యుడు శ్యాంకుమార్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏలూరు జిల్లా నూతన అధ్యక్షుడిగా మద్దాల శేఖర్ (భీమడోలు), ప్రధాన కార్యదర్శిగా మెగా దుర్గారావు (ఏలూరు), గౌరవాధ్యక్షునిగా రావు (జంగారెడ్డిగూడెం)ను ప్రకటించారు. అసోసియేషన్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు పి.సాగర్‌బాబు, వైస్ చైర్మన్ చక్కా రాంబాబు, ప్రధాన కార్యదర్శి పీఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

భీమడోలులో స్కిల్ హబ్

భీమడోలు: భీమడోలు వేంకటేశ్వర డిగ్రీ కళాశాలకు స్కిల్ హబ్ మంజూరైందని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఈ.తమ్మాజీరావు ఓ ప్రకటనలో తెలిపారు. భీమడోలు ప్రాంతంలోని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇస్తామని, పదో తరగతి నుంచి పీజీ చదివిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఈనెల 25లోపు సెల్ 81848 87146 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

స్కూల్‌గేమ్స్‌కు నెట్‌బాల్ జట్లు

పాలకోడేరు: నెల్లూరు జిల్లా ఆత్మకూరులో శనివారం నుంచి ఈనెల 23వరకు జరిగే 66వ రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ నెట్‌బాల్ పోటీలకు పశ్చిమగోదావరి జిల్లా అండర్-14, 17 జట్లు శుక్రవారం గొరగనమూడి హైస్కూల్ నుంచి బయలుదేరాయని హెచ్ఎం వేంద్ర వెంకటేశ్వరరావు తెలిపారు. గొరగనమూడి, తోలేరు, పెన్నాడ, గోకవరం, విస్సాకోడేరు, అనాకోడేరు, వీరవాసరం, భీమవరానికి చెందిన క్రీడాకారులు ఉన్నారన్నారు. కోచ్ మేనేజర్లుగా ఎస్.విజయలక్ష్మి, పూడి శ్రీనివాస్, దావూద్‌ఖాన్, వినీత్ జోసఫ్‌కుమార్, విజయ్‌కుమార్, నవ్య వ్యవహరిస్తారు. జట్లను రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్ అభినందించారు.

ఏలూరు జిల్లా పోలీస్ భేష్

జాతీయ స్థాయిలో రెండు అవార్డులు



ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ

ఏలూరు టౌన్: జాతీయ స్థాయిలో జిల్లా పోలీసులు రెండు అవార్డులు సొంతం చేసుకున్నారు. సైబర్‌క్రైమ్ అవేర్‌నెస్ అండ్ డిటెక్షన్‌లో సిల్వర్ అవార్డును, పోలీస్ సేఫ్టీ ప్రోయాక్టివ్ పోలీసింగ్‌లో ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో సెమీఫైనల్‌కు చేరి స్కాచ్ అవార్డును గెలుచుకున్నారు. జిల్లావ్యాప్తంగా సైబర్ నేరాలపై 73 కేసులు నమోదు చేయడంతో పాటు 36 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సైబర్ కేసులను ఛేదించి రూ.28 లక్షల 17 వేల 898ను రికవరీ చేశారు. అలాగే సైబర్ నేరాలపై సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ చేసి సమస్యలను వివరిస్తే పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించారు. అలాగే పోలీస్ అండ్ సేఫ్టీలో క్షేత్రస్థాయిలో ముందస్తు సమాచారాన్ని సేకరించి శాంతిభద్రతల పరిరక్షణకు చేస్తున్న కృషికి గుర్తింపు లభించింది. ప్రో యాక్టివ్ సిద్ధాంతాలను అనుసరించి నేరాల నియంత్రణకు పోలీసులు చేపడుతున్న చర్యలు, పక్కా ప్రణాళికలు, అమలు చేస్తున్న విధానాలు జిల్లాను సెమీఫైనల్స్‌కు చేర్చాయి. స్కాచ్ అవార్డును సైతం పొందటం పోలీసుల ప్రతిభను చాటింది. జాతీయస్థాయిలో రెండు అవార్డులు గెలుచుకోవటం జిల్లా పోలీసుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుందని ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ అన్నారు.

ఉగాది నాటికి 26 వేల ఇళ్ల నిర్మాణాలు

హౌసింగ్ పీడీ లక్ష్మీషా



జగనన్న ఇళ్ల నిర్మాణాల ప్రగతిని పరిశీలిస్తున్న గృహ నిర్మాణ సంస్థ ఎండీ లక్ష్మీషా

ఏలూరు(మెట్రో): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉగాది నాటికి 5 లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలనే దృఢ సంకల్పంతో ఉందని, దీనిలో భాగంగా ఏలూరు జిల్లాలో 26 వేల నిర్మాణాలను పూర్తిచేయాలని ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీషా అన్నారు. శుక్రవారం ఇళ్ల నిర్మాణాల ప్రగతి తీరును పరిశీలించేందుకు డైరెక్టర్ గంటా సంధ్యతో కలిసి ఆయన జిల్లాకు విచ్చేశారు. ఏలూరు, పెదవేగి మండలాల్లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఎండీ లక్ష్మీషా మాట్లాడుతూ గృహనిర్మాణాలకు సంబంధించి నాణ్యత విషయంలో రాజీపడవద్దని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకూ 14 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన 12 వేల నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. ఆప్షన్-3 కింద కాంట్రాక్ట్ పద్ధతిలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాల విషయంలోనూ నాణ్యతలో రాజీ పడవద్దని, అలాగే నిర్మాణాలను వేగిరపర్చాలన్నారు. నిర్మాణ సామగ్రి అందించడంపై పర్యవేక్షణ ఉండాలని గృహనిర్మాణ సంస్థ పీడీని ఆదేశించారు. జగనన్న కాలనీల్లో అప్రోచ్ రోడ్లు, విద్యుత్ సౌకర్యం, రుణ సదుపాయం వంటి అంశాల్లో ఎక్కడా సమన్వయం లోపం లేకుండా ముందుకు వెళ్లాలన్నారు.

ఆప్షన్-3 నిర్మాణాలపై..

తొలుత ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి పాత లేఅవుట్‌లో 650 ఇళ్ల నిర్మాణాల ప్రగతిని పరిశీలించారు. పోణంగిలో ఆప్షన్-3 కింద నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతను పరిశీలించి నిర్మాణాలు వేగంగా పూర్తి కావాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్లకు బిల్లులు చెల్లింపులపై పర్యవేక్షించాలన్నారు. అనంతరం పెదవేగి మండలం విజయరాయి, నడింపల్లి లేఅవుట్లను వారు పరిశీలించారు. పీడీ టి.వేణుగోపాల్, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లు, సిబ్బంది వారి వెంట ఉన్నారు.

అదనపు ధాన్యం సేకరణకు చర్యలు

జాయింట్ కలెక్టర్ అరుణ్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ పి.అరుణ్‌బాబు

ఏలూరు(మెట్రో): జిల్లాలో ధాన్యం సేకరణకు నిర్దేశించిన లక్ష్యానికి అదనంగా సేకరించేందుకు చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వెజ్జు వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్యచౌదరి, పుప్పాల వాసుబాబు, దూలం నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, అదనంగా కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జేసీ అరుణ్‌బాబు స్పందిస్తూ ఇప్పటికే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. జిల్లాలో ఆక్వా-నాన్ ఆక్వా జోన్ నిర్ధారణ విషయంలో సంబంధిత శాఖాధికారులు సరైన సమాచారంతో గ్రామ సభలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులకు గ్రామసభ వివరాలను తెలియజేయాలని ఎమ్మెల్యేలు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని జేసీ సంబంధిత అధికారులను ఆదేశించారు. తమ ప్రాంతంలో ఆయిల్‌పామ్ సాగుకు మొక్కలు డిమాండ్ ఎక్కువగా ఉన్నందున ఆ దిశగా పెద్దఎత్తున మొక్కలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే కొఠారు కోరారు.

డ్రోన్లపై అభ్యర్థన : జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ సాగులో డ్రోన్లు వినియోగంలో భాగంగా కస్టమ్ హైరింగ్ సెంటర్లకు సబ్సిడీపై అందిస్తున్నారని, అలాగే వ్యవసాయ పరపతి సంఘాలకు కూడా అందిస్తే రైతులకు మరింత మేలు జరుగుతుందని అన్నారు. జేసీ అరుణ్‌బాబు మాట్లాడుతూ రబీ పంటకు ఈ-క్రాప్ నమోదు ప్రారంభమైనందున రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో టార్పాలిన్లు, స్ప్రేయర్లు సబ్సిడీపై అందించాలని రైతులు కోరారని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే 9 మండలాల నుంచి రైతుభరోసా కేంద్రాల ద్వారా రాయితీపై మైక్రో న్యూట్రియన్స్ అందించాలని కోరారన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు వైఆర్‌కేపీఆర్ బాబ్జి, పి.రవీంద్రరెడ్డి, చిట్టూరి వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జేడీ జి.నెహ్రూబాబు, ఇరిగేషన్ ఎస్ఈ కె.శ్రీనివాసరావు, ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ పాండురంగారావు, ఎల్‌డీఎం ఎస్.వెంకటేశ్వరరావు, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ అధికారులు పాల్గొన్నారు.

● ట్రిపుల్ బొనాంజా



భీమడోలులోని ఆరోగ్యమాతా జనరల్ ఆస్పత్రిలో నల్లజర్ల మండలం దూబచర్లకు చెందిన జొన్న రమాదేవి ఈనెల 18న మధ్యాహ్నం ముగ్గురు పండంటి మగబిడ్డలకు జన్మనిచ్చింది. అయితే ఈ విషయం రెండు రోజుల ఆలస్యంగా వెలుగు చూసింది. తల్లితో పాటు ముగ్గురు శిశువులు ఆరోగ్యంగా ఉన్నారని, ఒక్కో బిడ్డ సగటున 1.58 కిలోల బరువు ఉందని డాక్టర్ పి.అపర్ణ తెలిపారు. ముగ్గురు మగబిడ్డలు పుట్టడంపై రమాదేవి కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- భీమడోలు

ఐడీటీఏ పీఓ బాధ్యతల స్వీకరణ

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం మండలంలోని కేఆర్‌పురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా ఎం.రజిని కుమారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అయితే 2 గంటల్లోపు ఆమెను ఎన్టీఆర్ జిల్లాకు హౌసింగ్ పీడీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు వచ్చాయి.

జనాభా నిష్పత్తి ప్రకారం అవకాశాలు కల్పించాలి

వీరవాసరం: ఈబీసీ రిజర్వేషన్లను రద్దు చేసి వివిధ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగ అవకాశాలు కల్పించాలని జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం సంఘ నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ సమావేశాన్ని వీరవాసరంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కుక్కల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఐక్య పోరాటాలతో హక్కులు సాధించుకోవచ్చునన్నారు. 2009లో రాజ్యాంగ హోదాతో కమిషన్‌ను ఏర్పాటుచేశారని, బీసీలకు అన్యాయం జరిగితే కమిషన్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని సూచించారు.

క్రికెట్ ఆడుదాం.. ప్రతిభ చాటుదాం

ఈ నెల 22 సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ఎంట్రీలకు చివరి తేదీ

SAKSHI DIGITAL MEDIA GROUP — SPL SAKSHI PREMIER LEAGUE

బ్యాట్ పట్టుకొని బంతిని బౌండరీ దాటించాలని ఉందా? బుల్లెట్ వేగంతో బంతులు వేస్తూ వికెట్లను గిరాటేయాలని ఉందా? మెరుపు వేగంతో కదులుతూ బ్యాటర్లను రనౌట్ చేయాలని ఉందా? క్రికెట్ ఆడేద్దామని.. మనలోని ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పాలని మనసులో బలమైన కోరిక ఉంటే సరిపోదు.. దానికి వేదిక కూడా కావాలిగా! ఇలాంటి ఔత్సాహిక క్రికెటర్లు తమ కలలు నెరవేర్చుకునేందుకు మళ్లీ సమయం వచ్చేసింది. మరో ఆలోచన లేకుండా ముందుగా మీ జట్టును తయారు చేసుకొని ఎంట్రీలు పంపించండి.. ఆ తర్వాత సమరానికి సై అనండి.

Regional sponsor: APMDC, APMDC FOUNDATION

ఔత్సాహిక క్రికెటర్లకు సువర్ణావకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో ఈ నెల(జనవరి) నాలుగో వారంలో సాక్షి ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) క్రికెట్ టోర్నీ నాలుగో సీజన్ మొదలుకానుంది.

టోర్నీ ఫార్మాట్.. ముందుగా జిల్లా, ప్రాంతీయ, రాష్ట్రస్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లను 10 ఓవర్లపాటు నిర్వహిస్తారు. జిల్లాస్థాయిలో విజేతగా నిలిచిన జట్లు ప్రాంతీయ స్థాయి టోర్నీకి అర్హత సాధిస్తాయి. ఈ మ్యాచ్‌లను 20 ఓవర్లపాటు నిర్వహిస్తారు. ప్రాంతీయ స్థాయి టోర్నీ విజేతలు రాష్ట్రస్థాయిలో రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో టైటిల్ కోసం తలపడతాయి. ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదికగా ఎంట్రీలు స్వీకరిస్తారు.

ఎంట్రీ ఫీజు.. ఈ టోర్నీలో పాల్గొనాలనుకునే జట్లు రూ.1,500 ఎంట్రీ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనూ, ఆఫ్‌లైన్ పద్ధతిలోనూ చెల్లించవచ్చు. వివరాలకు సాక్షి జిల్లా యూనిట్ కార్యాలయంలో సంప్రదించాలి. https://www.arenaone.in/registration వెబ్‌సైట్‌లోనూ వివరాలు లభిస్తాయి. ఎంట్రీలను ఈ నెల 22తేదీలోపు పంపించాలి.

ఏ ఏ విభాగాల్లో... ఈ లీగ్‌ను రెండు కేటగిరీల్లో నిర్వహిస్తారు. అండర్-19 జూనియర్ స్థాయిలో (1 జనవరి 2003 తర్వాత జన్మించి ఉండాలి). అండర్-25 సీనియర్ స్థాయిలో (1 జనవరి 1997 తర్వాత జన్మించి ఉండాలి) వేర్వేరుగా నిర్వహిస్తారు. జూనియర్ స్థాయిలో ఆడేందుకు జూనియర్ కాలేజీ జట్లకు, సీబీఎస్ఈ స్కూల్ (ప్లస్ 1, 2) జట్లకు, ఐటీఐ, పాలిటెక్నిక్ జట్లకు అర్హత ఉంది. సీనియర్ స్థాయిలో ఆడేందుకు డిగ్రీ, పీజీ, మెడిసిన్, ఇంజనీరింగ్, ఫార్మా కాలేజీ జట్లకు అవకాశం కల్పిస్తారు.

ఎన్ని జట్లకు అవకాశం.. ఒక్కో కాలేజీ నుంచి గరిష్టంగా రెండు జట్లను పంపించే వెసులుబాటు ఉంది. రెండు జట్లు కూడా వేర్వేరుగా ఎంట్రీ ఫీజు చెల్లించాలి. ఒక జట్టులో ఆడే ఆటగాడు మరో జట్టుకు ఆడకూడదు. మ్యాచ్‌లు ఆడే సమయంలో ఆటగాళ్ల వయసు ధ్రువీకరణ పత్రాలను చూపించాల్సి ఉంటుంది. మ్యాచ్ సమయంలో ఇరుజట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్) చూపించాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్స్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్‌లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లౌవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూస్ ధరించాలి.

ఇతర వివరాలకు నిర్వాహకులను సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు : 99124 40768, 99126 71555

గమనిక: అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం

మనో వ్యథతోనే ఆత్మహత్య

కొవ్వూరులో వృద్ధ దంపతుల ఆత్మహత్యపై దర్యాప్తు

ఏలూరు టౌన్: గోదావరిలోకి దూకి ఏలూరుకు చెందిన వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. కొవ్వూరులో గోదావరిలో దూకి శుక్రవారం ఈ వృద్ధ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతులను ఏలూరు వన్‌టౌన్ పంపుల చెరువు ప్రాంతానికి చెందిన కేదారి కొండలరావు, ఉమామహేశ్వరిగా గుర్తించారు. వీరిద్దరూ సంతోషంగా జీవించేవారు. అప్పుల బాధ లేదు.. అనారోగ్య సమస్యలు లేవు... కానీ కొన్ని సమస్యల వల్ల ఏర్పడిన మానసిక వేదన వారిని ఆత్మహత్యకు పురికొల్పాయి. దంపతులిద్దరూ ఎంతో అన్యోన్యంగా జీవిస్తోన్న తరుణంలో కుటుంబంలో తలెత్తిన పలు ఆటుపోట్లు వారిని కుంగదీశాయి. వారిద్దరూ బలన్మరణానికి పాల్పడడం బంధువులు, కుటుంబ సభ్యులను దుఃఖంలో ముంచెత్తింది. వారికి కుమారుడు, కుమార్తె ఉండగా కుమార్తెకు వివాహమై విదేశాల్లో భర్తతో ఉంటోంది. కుమారుడు శ్రీకాంత్‌కు ఇంకా వివాహం కాలేదు. ఇంకా స్థిరపడలేదని బంధువులు పేర్కొన్నారు. కొండలరావు ఏలూరు ఆంధ్రా బ్యాంకులో ఉద్యోగిగా పనిచేసి కొంతకాలం క్రితమే పదవీవిరమణ చేశారు. వన్‌టౌన్‌లోని రామకోటి సెంటర్‌లో కేదారు ఫ్యాన్సీని నిర్వహిస్తున్నారు. దంపతులిద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉంటారని, ఇద్దరి మధ్య ఎలాంటి పొరపచ్చాలు లేవంటున్నారు. అనారోగ్య సమస్యలు సైతం ఏమీ లేవనే అభిప్రాయం బంధువులు వ్యక్తం చేస్తున్నారు. కుమారుడు విషయంలోనే వారిద్దరూ తీవ్రంగా మనోవ్యథకు గురయ్యేవారని చెబుతున్నారు. ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఉక్కిరిబిక్కిరి చేయటంతో మానసికంగా నలిగిపోయారని అంటున్నారు. కొద్దిరోజులుగా మనోవ్యథతో బాధపడుతున్న వారిద్దరూ సేదదీరేందుకు బంధువుల ఇంటికి వెళ్ళారు. ఇంతలో గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొండలరావు, ఉమామహేశ్వరి దంపతుల ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేశారు. బంధువులు, కుటుంబ సభ్యులను ఆరా తీస్తున్నట్లు సమాచారం.


గోదావరి నుంచి మృతదేహాలను బయటకు తీసి పరిశీలిస్తోన్న పోలీసులు

● గడపగడపకు సంక్షేమం


దెందులూరు: సోమవరప్పాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి


కొయ్యలగూడెం: మండలంలోని కన్నాపురంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

కుకునూరు: మండలంలోని గోదావరిలో చేపల వేటకు వెళ్లి గల్లంతైన యువకుడి మృతదేహం శుక్రవారం లభ్యమైంది. కుకునూరు ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజుల క్రితం ఒడిశాకు చెందిన గుత్తి కోయ కూలీల బృందం మిర్చికోతల కోసం మండలంలోని కొండపల్లి ప్రాంతానికి వచ్చారు. వారిలో మడకం భీమ(29) ఈ నెల 17న చేపల వేట నిమిత్తం నదిలోకి దిగి గల్లంతయ్యాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు, స్థానికులు నదిలో గాలించినా భీమ ఆచూకీ లభించలేదు. శుక్రవారం వేలేరుపాడు మండలం తూర్పుమెట్టగూడెం గ్రామ సమీపంలోని గోదావరిలో మృతదేహం ఉందన్న సమాచారం మేరకు నది వద్దకు వెళ్లి మృతదేహాన్ని వెలికి తీసి చూడగా, భీమ మృతదేహంగా కుటుంబసభ్యులు గుర్తించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

25న వాహనాల వేలం

తాడేపల్లిగూడెం రూరల్: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన ఆటో, బొలెరో కారుకు ఈ నెల 25న ఉదయం 11 గంటలకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్‌ఈబీ) కార్యాలయం వద్ద వేలం పాట నిర్వహించనున్నట్టు ఎస్‌ఈబీ సీఐ ఎం.సత్యనారాయణ తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు రూ.10 వేలు డిపాజిట్‌గా చెల్లించి, ఆధార్, పాన్ కార్డు నకళ్లను సమర్పించాలన్నారు. అత్యధిక మొత్తానికి పాట పాడిన వారికి వాహనాలను 18 శాతం జీఎస్టీతో స్వాధీనం చేస్తామని వివరించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

బుట్టాయగూడెం: పొలంలో విద్యుత్ మోటర్ రిపేర్ చేస్తున్న సమయంలో షాక్ తగిలి శుక్రవారం ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నందాపురంకు చెందిన నిమ్ము శేషారావు(50) పొలంలో మోటర్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురైనట్లు తెలిపారు. శేషారావును నందాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యం పొందుతూ కొద్దిసేపటికి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

వైభవంగా నమ్మాళ్వార్లకు పరంపదోత్సవం

ఆగిరిపల్లి: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆగిరిపల్లిలో వేంచేసియున్న శోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో రథసప్తమి ఉత్సవాలను పురస్కరించుకుని దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నమ్మాళ్వార్ అధ్యయనోత్సవాల్లో పరం పదోత్సవాన్ని శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభనాచలస్వామి సన్నిధిలో వానమామలై జియ్యంగార్ల మంగళ శాసనంతో తెనాలికి చెందిన పంచాంగం రామానుజాచార్యులు అధ్యయనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. దిగువ సన్నిధిలో విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పాశుర పారాయణాన్ని, నమ్మాళ్వార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలు ప్రారంభం

సాక్షి, భీమవరం: జిల్లా చెస్ అసోసియేషన్, అనసూయ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో భీమవరం విశ్వకవి స్కూల్లో రెండు రోజులపాటు నిర్వహించే రాష్ట్రస్థాయి చిల్డ్రన్స్ చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలను శుక్రవారం ఐఏఎస్ అధికారి రేవు ముత్యాలరాజు సతీమణి సింధూర మొదటి ఎత్తు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి భీమారావు మాట్లాడుతూ చెస్ పోటీలు 14 విభాగాల్లో జరుగుతాయని విజేతలు జనవరి 27న తమిళనాడులో నిర్వహించే జాతీయస్థాయి స్కూల్ చాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొంటారన్నారు. జిల్లా చెస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు తోట భోగయ్య, అధ్యక్షుడు మాదాసు కిషోర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, మేధాశక్తిని పెంపొందించడానికి చెస్‌పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ పాట్లూరి రఘుబాబు, జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి గమిని రవిపవన్‌కుమార్, ఉపాధ్యక్షుడు తోట హరిబాబు, అల్లు శ్రీనివాస్, కాశీ శివ రంగనాథ్, శిరిగినీడి కోటేశ్వరరావు, పెదపాటి రవి తదితరులు పాల్గొన్నారు.


భీమవరంలో చెస్ పోటీలు ప్రారంభిస్తున్న సింధూర

డీఆర్‌జీలో బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్

పెంటపాడు: బాల్ బ్యాడ్మింటన్‌లో మహిళలు ఉన్నతంగా రాణించాలని పెంటపాడు డీఆర్ గోయంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్యాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం పెంటపాడులోని గోయంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నన్నయ వర్సిటీ పరిధిలోని అంతర్ కళాశాలల మహిళల బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలను ఆయన ప్రారంబించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఎంపిక అనంతరం టీంను, సెలక్షన్ సభ్యులను అభినందించారు. నిడదవోలు, ఏలూరు, భీమవరం, కొత్తపేట, అనపర్తి, గోపన్నపాలెం, పాలకొల్లు, పెంటపాడు తదితర 8 కళాశాలలకు చెందిన జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. వీరిలో నుంచి ప్రతిభ చూపిన 12 మంది క్రీడాకారులను అంతర్రాష్ట్ర పోటీలకు ఎంపిక చేసారు. వ్యాయామ అధ్యాపకుడు సత్తి బాపిరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలలో విశ్వవిద్యాలయ ఎంపిక కమిటీ సభ్యులుగా సీనియర్ వ్యాయామ అధ్యాపకులు ఆదిరెడ్డి సత్యనారాయణ, సీహెచ్ సతీష్, పి.శ్రీనివాసులు వ్యవహరించారు.


హోరాహోరీగా తలపడుతున్న కొత్తపేట-పెంటపాడు కళాశాల జట్లు

అంతర్జాతీయ సదస్సులో కల్యాణ్ ప్రతిభ

కై కలూరు(కలిదిండి): ఏసియా-ఆఫ్రికా స్కాలర్స్ గ్లోబెల్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 17వ కన్సల్టెన్సీ ఫోరం వర్చువల్ అంతర్జాతీయ సదస్సులో గెస్ట్ లెక్చరర్‌గా కలిదిండి మండలం కాళ్ళపాలెం యువకుడు మేడిశెట్టి కళ్యాణ్‌కు ప్రసంగించే అవకాశం లభించింది. సమగ్రమైన, స్థిరమైన పారిశ్రామికీకరణకు మౌలిక సదుపాయాలు అంశంపై మాట్లాడారు. ఈ ఏడాది ఏప్రిల్ 14 నుంచి 16 వరకు న్యూఢిల్లీ విద్యాభవన్‌లో జరిగే గ్లోబల్ సౌత్ యూనివర్సిటీస్ అసోషియేషన్ సమ్మిట్(జీఎస్‌యూఏ) ఆధ్వర్యంలో జరిగే జీఎస్‌యూఏ-23 సమ్మిట్, అవార్డ్స్, ఎక్స్పో కార్యక్రమానికి అతనికి ఆహ్వానం అందింది.


మేడిశెట్టి కళ్యాణ్

గరికపాటి ప్రవచనం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం ఆనంద్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మహా సహస్రావధాని గరికిపాటి నరసింహరావు ప్రవచనం అలరించింది. ప్రతీ వ్యక్తికి ప్రశ్నించే ధైర్యం రావాలని ఆయన పేర్కొన్నారు. పురాణాలలో మనకి తెలియని విషయాలపై ప్రశ్నించే గుణం ఉంటే వాటిని తెలుసుకోవచ్చని చెప్పారు. కోరికలను అదుపులో ఉంచుకుంటే దుఃఖం నుంచి విముక్తి పొందవచ్చన్నారు.


గరికపాటి నరసింహారావు

రిటైర్డ్ రిజర్వ్ ఎస్సై ఇంట్లో చోరీ

పోలవరం రూరల్: పోలవరం మండలం ఎల్ ఎన్‌డీపేటలో రిటైర్డ్ రిజర్వు ఎస్సై ఇంట్లో చోరీ జరిగినట్లు ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ తెలిపారు. పునరావాస కేంద్రంలో ఉంటున్న వెట్టి కన్నయ్య ఈ నెల 12న వేరే గ్రామం వెళ్లి.. 18న ఇంటికి రాగా, తాళాలు పగులగొట్టి చోరీ చేసినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.లక్ష నగదు, కాసు బంగారం చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. క్లూస్‌టీంను రప్పించి వేలి ముద్రలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ఎల్ఎన్‌డీపేటలో చోరీ జరిగిన ఇంటి పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్సై పవన్‌కుమార్

ఇద్దరు హెచ్‌ఎంల సస్పెన్షన్

సాక్షి, భీమవరం: జగనన్న గోరుముద్ద పథకంలో విద్యార్థులకు పురుగు పట్టిన బియ్యం వండి పెడుతున్న పాలకొల్లు బీఆర్ఎంవీ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని ఎస్.ఝాన్సీలక్ష్మీబాయిని విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెలరోజులుగా పురుగులు పట్టిన బియ్యం వండి పెడుతున్నట్లు పాఠశాల విద్యాకమిటీ ఫిర్యాదు చేయడంతో విచారణ నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

గూట్లపాడు హెచ్‌ఎం సస్పెన్షన్

సాక్షి, భీమవరం: భీమవరం మండలం గూట్లపాడు ఎంపీపీ మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయిని బి.శివనాగజ్యోతిని విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శివనాగజ్యోతి సహ ఉపాధ్యాయులను కులం పేరుతో దూషించడమేగాక వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ రాజకీయ విభేదాలు సృష్టిస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాలతో విచారణ జరిపి ఈ నెల 19న విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., ప.గో.జిల్లా, ఏలూరు, బ్రాంచి : తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్

బహిరంగ వేలము ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం గ్రామములో గల DCC బ్యాంకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ ఆఫీసు నందు ఈ దిగువ తెలిపిన బకాయి బాకీదారులు సదరు బ్యాంకులోని లోను తీసుకుని తిరిగి చెల్లించకపోవుట వలన వీరు బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులను ఈ దిగువ తెల్పిన తేదీలలో డిప్యూటీ రిజిస్ట్రార్/ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఏలూరు వారి ఉత్తర్వులు ప్రకారము ది.25.01.2023వ తేది బుధవారం రోజున జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఏలూరు, మేనేజర్ DCC బ్యాంకు /సేల్ ఆఫీసర్ వారిచే DCC బ్యాంకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ ఆఫీసు భవనము నందు ఈ దిగువ తేదీలలో బహిరంగముగా వేలము వేయబడును. కావున ఆసక్తి గలవారు వేలము పాటలో పాల్గొనవచ్చును.

వ.నెం.	ఐ.పి.నెం.	బకాయి బాకీదారుని పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం చ.గ.	పరి హద్దులు	చెల్లించవలసిన మొత్తము	వేలము వేయు తేదీ, సమయం, స్థలము
1.	352/19-20, 324/19-20, 354/19-20, 351/19-20, 359/19-20, 325/19-20	మందాల సత్యనారాయణ S/o వెంకటేశ్వరరావు	ప్రత్తిపాడు గ్రామం పెంటపాడు మండలం	53/5	343 Sq.Yds	కలవు	రూ.25,13,774/- -తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.25.01.2023, ఉ.10.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
2.	18/22-23, 19/22-23, 17/22-23	పల్లంట్ల గోపి S/o వెంకన్న	[illegible] గ్రామం, [illegible] మండలం	RCC Building in R.S.No.55/1 with Door No. 1-93A	242 Sq.Yds	కలవు	రూ.10,28,558/- -తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.25.01.2023, ఉ.10.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
3.	60/22-23	[illegible] S/o వెంకట రామయ్య	[illegible] గ్రామం [illegible] మండలం	Open Plot in R.S.No. 197/3	242 Sq.Yds	కలవు	రూ.1,20,746/- -తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.25.01.2023, ఉ.11.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
4.	45/22-23, 46/22-23	ఎలిపేం సూర్యచంద్రరావు S/o ప్రకాశం	[illegible] గ్రామం [illegible] మండలం	RCC Building in R.S.No. 66/1, with D.No.2-42	242 Sq.Yds	కలవు	రూ.7,20,452/- -తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.25.01.2023, ఉ.11.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
5.	71/21-22, 86/21-22	[illegible] లక్ష్మీనారాయణ S/o [illegible]	[illegible] గ్రామం [illegible] మండలం	Open Residential Land in R.S.No.565	141.60 Sq.Yds	కలవు	రూ.4,89,708/- -తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.25.01.2023, మ.12.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
6.	85/21-22	[illegible] గంగరాజు S/o వెంకటరావు	[illegible] గ్రామం [illegible] మండలం	RCC Residential Building in D.No.8-102	242 Sq.Yds	కలవు	రూ.1,78,802/- తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.25.01.2023, మ.12.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
7.	187/21-22	[illegible] వరలక్ష్మి W/o శ్రీనివాస్	[illegible] గ్రామం [illegible] మండలం	Open site in R.S.No.323-3B	146 Sq.Yds	కలవు	రూ.4,07,400/- -తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.25.01.2023, మ.01.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
8.	55/22-23, 58/22-23	[illegible] W/o [illegible], [illegible] S/o సత్యనారాయణ	ప్రత్తిపాడు గ్రామం పెంటపాడు మండలం	Tailed House in R.S.No.52 with D.No. 2-174	58.13 Sq.Yds	కలవు	రూ.7,84,567/- -తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.25.01.2023, మ.02.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
9.	208/21-22	[illegible] గంగా భవాని W/o హనుమంతరావు	[illegible] గ్రామం [illegible] మండలం	Open Plot No.25 R.S.No. 64/2A	146.35 Sq.Yds	కలవు	రూ.4,27,648/- -తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.25.01.2023, మ.03.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
10.	71/22-23, 70/22-23	[illegible] S/o మీరాసాహెబ్	[illegible] గ్రామం [illegible] మండలం	Tailed House & Site in R.S.No.218 with D.No. 2-106	194 Sq.Yds	కలవు	రూ.3,91,654/- -తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.25.01.2023, సా.04.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
11.	3/20-21	పులి కొండలరావు S/o సత్యనారాయణ	[illegible] గ్రామం [illegible] మండలం	1215/1 Total	Ac 0.67	కలవు	రూ.82,67,568/- -తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.25.01.2023, సా.04.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు

షరతులు: 1) వేలములో పాల్గొనదలచినవారు వేలమువేయు అధికారి వద్ద రూ.10,000/- లు ధరావత్తు ముందుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. 2) వేలము పాట అయిన వెంటనే హెచ్చు పాటదారుకు వేలము ఖరారు చేయబడును. సదరు సొమ్ములో 15% పాట పూర్తి అయిన వెంటనే చెల్లించవలెను. 3) మిగిలిన సొమ్ము వేలము జరిగిన తేది నుండి 15 రోజులలో పూర్తిగా చెల్లించవలెను. 4) సి.డి.ఆర్/ఓ.యస్.డి. డి.సి.సి. బ్యాంకు, ఏలూరు వారి నుండి క్రయ దస్తావేజులు సొంత ఖర్చులపై రిజిస్టరు చేయించుకొనవలెను. 5) వేలము పాట ఏ కారణము చూపకనే రద్దు పరచుటకు గానీ, వాయిదా వేయుటకు గాని సేల్ ఆఫీసర్ వారికి సర్వహక్కులు వున్నవి. 6) వేలముకు సంబంధించిన వివరములు సేల్ ఆఫీసర్ ద్వారా గానీ, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్, డి.సి.సి. బ్యాంకు వారి ద్వారా గాని తెలుసుకొనవచ్చును. 7) పాటదారులు ఎవరూ హాజరుకాని యెడల సదరు వేలము వేయు ఆస్తులు బ్యాంకుకు దాఖలు చేయబడును. 8) బాకీదారులు తనఖా పెట్టబడిన పై స్థిరాస్తిపై సంఘమునకు గానీ మరేయితర బకాయిలున్ననూ సదరు బకాయి పాట సొమ్ము నుండి వసూలు చేయబడును.

స్థలం: తాడేపల్లిగూడెం
తేది: 10-01-2023

నరెడ్డి శ్రీనివాస్, సేల్ ఆఫీసర్ / బ్రాంచ్ మేనేజర్
జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి.ఏలూరు,
తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE
■ ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 7 ఎకరాల భూమి లో ఇల్లు గెస్ట్ హౌసెస్ మరియు విల్లాలు కట్టుటకు అమ్మబడును. ఫోన్ : 9500108888. [HA-28277]

రొయ్యల చెరువు అమ్మబడును.
■ నిడమర్రు మండలం, పెదనిండ్రకొలను గ్రామంలో, అన్ని వసతులు వున్న 13.5 ఎకరాల రొయ్యల చెరువు అమ్మకం. సంప్ర: 99899 99599 [P-1169145]

Services

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888 [B-1197726]
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786661]
■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముతూట్ మనప్పురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 88024 89999 [B-6045]

BUSINESS OFFER
■ We Super Stockist of FMCG Products of Masalas & Deserts is looking for District wise Distributors in TS & AP. www.mleps.in Cont: 70329 43367 [Y-748948]

AYURVEDA
■ అన్ని రకముల ఆరోగ్య సమస్యలు కీళ్లనొప్పులు, సెక్స్ సమస్యలు, ఆడవారి ప్రాబ్లమ్స్, నాడీపట్టుకొని చూసి వనమూలిక ద్వారా మందులు ఇవ్వబడును. ఫోన్ : 9398981980. [H-792647]

ఆయుర్వేదం
■ అన్ని రకముల మందులు, కీళ్ల నొప్పులు, ఉబ్బసం, చర్మ వ్యాధులు, పైల్స్, మధుమేహం, సెక్స్ సమస్యల ప్రభావవంతమైన ఫలితం, వాజీకరణం. డా॥ అశోక్ త్రిపాఠి-సెల్: 7738897455 [K-1141937]

Wanted
■ ప్రముఖ బ్యాంక్‌లో పనిచేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జనరల్ షిఫ్ట్ 26వర్కింగ్ డేస్. వయస్సు 40 to 58, శాలరీ + ఇన్సెంటివ్ (7300/-), స్థలం: గోపాలపురం. ఫోన్ 85534 29991, 91826 46763. [V-6040]
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776043]
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి + భోజనం, జీ. 18k. ఏజెంట్ కమీషన్ 3k. ఫోన్ : 9640259988, 9640198899. [H-786821]
■ Vij శ్రీనిధి హోంకేర్ నందు పనికి ఆయాలు, వార్డు బాయ్స్, నర్సులు బేబీకేర్, ఇంటి/వంట పనికి స్త్రీ / పు॥లు కావలెను, జీతం : 13-50k, రూం+ మీల్స్. ఫోన్ : 9515019926, 7989776351. [HA-10818]
■ విజయవాడ గుంటూరులోని శ్రీమంతుల ఇండ్లలో పేషంట్స్‌ను చూసుకొనుటకు ఆడ, మగ స్టాఫ్ కావలెను. జీ॥ 15,000/- 25,000/- ఫ్రీ ఫుడ్ + రూమ్. నం॥ 7337313353, 9666442002 [G-776170]
■ ప్రముఖ NGO లో పనిచేయుటకు ఆసక్తిగల అమ్మాయిలు కావలెను, Q: 10th-Deg. Sal: 10-15k, ఫ్రీ భోజనం & వసతి సదుపాయం కలదు. ఫోన్ : 9573653746. [HA-89984]
■ అంజన్న హోమ్‌కేర్ పెద్దవారికి పేషెంట్ కేర్/ఇంటి/వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 18,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో Hyd. Ph: 9966568882, 9963489661 [HA-900]

గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందం చాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.







